
# సూర్యాపేట జిల్లా ఎస్పీగా బీకే రాహుల్ హెగ్డే



సూర్యాపేట,సూర్యప్రతినిధి, మేజర్‌న్యూస్ ః సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బీకే రాహుల్ హెగ్డే నియమితులయ్యారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన బదిలీల్లో బాగంగా రెండు సంవత్సరాలుగా సూర్యాపేట ఎస్పీగా పని చేసిన రాజేంద్రప్రసాద్ బదిలీ కావడంతో శుక్రవారం అదనపు ఎస్పీ మేక నాగేశ్వర్‌రావు ఇన్‌చార్జి ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. శుక్రవారం ఐపీఎస్ బదిలీల్లో బాగంగా బీకే రాహుల్ హెగ్డేను సూర్యాపేట ఎస్పీగా బదిలీ చేసారు. 2014 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన ఈయన కర్ణాటకకు చెందిన వారు. మొదటగ 2015లో జయశంకర్ బూపాలపల్లి జిల్లా ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయన 2018లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఉద్యోగ బాధ్యతలు ఐదు సంవత్సరాల 8 నెలలు నిర్వహించారు. ప్రస్తుతం హైదరాబాద్ ట్రాఫిక్ విబగంలో డిప్యూటీ కమిషనర్‌గా పిబ్రవరి 2023 నుంచి పని చేస్తున్నారు.


సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 14, అక్టోబర్ 2023 పేజీలు - 8


# ఆలస్యం...అమృతం....విషమా....?

## గత ఎన్నికల్లో ఆలస్యంగా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన
## తక్కువ సమయంతో ప్రజల్లోకి వెళ్లలేక ఓటమి
## ఆరు పథకాలపై కాంగ్రెస్ ఫోకస్ చేసేదెప్పుడు....?
## మేల్కోకపోతే పాత ఫలితామే పునరావృతమా...?
## టికెట్ల కేటాయింపులో కుదరని సయోధ్య
## ప్రచారంలో వెనుకబడిన కాంగ్రెస్ ...!

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో



తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితులలో ఆలస్యం ....అమృతం....విషం అనే సామెత నిజమయ్యేలా కనిపిస్తోంది. అధికార బీఆర్ఎస్ ఎన్నికల కోడ్‌కు ముందే ముఖ్యమంత్రి కేసీఆర్ అభ్యర్థుల పేర్లను ప్రకటించి తమ సైనికులను యుద్ధానికి సన్నద్ధం చేశాడు. దీంతో అభ్యర్థులు ఎన్నికల యుద్ధంలో విజయమో...వీరస్వర్గమో తేల్చుకునేందుకు ప్రయత్నాలు కూడా మొదలు పెట్టారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలో మంత్రులు, కేటీఆర్, హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి, సత్యవతి రాథోడ్‌లు సుడిగాలి పర్యటనలు చేసి ప్రారంబోత్సవాలు, శంకుస్థాపనలు చేయడంతో పాటు పలు నియోజక వర్గాల్లో బహిరంగ సభలు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ కార్యకర్యల్లో జోష్ నింపారు. కాని ప్రతిపక్షాలేమో అభ్యర్థుల ఎంపిక నత్తనడకన కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి అభ్యర్థులను ప్రకటించకపోగా బీజేపీ పార్టీ కూడా అదే దారిలో నడుస్తోంది. ఇంకా స్క్రీనింగ్ కమిటీల, సర్వేల పేరుతో మంచి రోజులు కావాలని చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ అభ్యర్థుల ప్రకటన వాయిదా వేస్తుండటంతో ఈ ఆలశ్యం అభ్యర్థుల పాలిట అమృతమవుతుందా...విషమవుతుందా అనేది సందిగ్ధంగా మారింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొంత మంది తమకే టికెట్ ఖాయమవుతుందనే నమ్మకంతో నియోజకవర్గంలో సభలు, సమావేశాలు గత రెండు రోజుల నుంచి ప్రారంబించారు. అధికార బీఆర్ఎస్ మొదటి విడత, రెండో విడత కూడా అభ్యర్థులపేర్లను ప్రకటించి ప్రచారంలో ముందుంది. కాంగ్రెస్ మాత్రం గత ఎన్నికల్లో మాదిరిగా చివరకు అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తే ప్రచారం చేసుకునే సమయం కూడా సరిపోక పోవడంతో ఓటమి పాలైన విషయం కాంగ్రెస్ నేతలకు తెలిసిందే. ఎంపిక వడపోత, స్క్రీనింగ్, సర్వేల పేరుతో ఇంకా కాలయాపన చేస్తే ఉమ్మడి జిల్లాలో

మిగతా 2లో

---

# అవకాశమొచ్చింది బీసీలంతా ఏకమవుదాం

## ప్రజలు మార్పుకోరుకుంటున్నారు
## నియోజక వర్గ రాజకీయ ముఖ చిత్రం మార్చుదాం
## 70 ఏళ్లలో ఏ ఒక్క బీసీని ఎదగనీయలేదు
## ఒక్కసారి అవకాశం ఇవ్వండి
## బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లి రామరాజుయాదవ్





నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః సందర్భం వచ్చింది...సమయం సమీపిస్తుంది సకల జనులం సబ్బండ వర్గాలం ఏకమవుదామని నల్లగొండ నియోజక వర్గ రాజకీయ ముఖ చిత్రం మార్చుద్దామని బీఆర్ఎస్ అసమ్మతి నేత పిల్లిరామరాజుయాదవ్ నల్గొండ ముఖ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రయివేటు పంక్షన్ హాలులో నిర్వహించిన నల్లగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నియోజక వర్గాన్ని ఆదిపత్య వర్గాలు 70 సం.లు ఏలినా ఏ దళిత బహుజన వర్గాలను అగ్రకుల పేదలను ఎమ్మెల్యేలుగా ఎదుగనీయలేదన్నారు. నామినెటెడ్ పదవులలో కూడా అవకాశాలు దక్కనీయలేదన్నారు. నియోజక వర్గం ఏ ఒక్కరి ఇద్దరి వ్యక్తులదో లేదో ఒక్కటి

మిగతా 2లో

# జిల్లాలో టీబీ టెస్టులు చేయాలి : కలెక్టర్





నల్లగొండ జిల్లా బ్యూరో

జిల్లాలో టీబీ టెస్టులు చేయాలని కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖడాక్టర్లతో సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికలకు, హమాలి వర్కర్లు, కూలీలకు టీబీటెస్టులు చేయాలని, గిరిజనప్రాంతాలలో డెలివరిల కోసం డాక్టర్లు ఒక ప్రణాలిక ప్రకారం చేయాలన్నారు. డెంగ్యూ టెస్టులు,

మిగతా 2లో

# పోలీస్ చెక్ పాయింట్‌లో భారీ మొత్తం నగదు సీజ్

## కాటన్ మిల్ నగదు కోటిన్నర
## మరో ఇద్దరి వద్ద లక్షా 79 వేలుసీజ్
## ఆర్డీవో శ్రీరాములు, సీఐ రాఘవేందర్‌రెడ్డి



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ః కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాగర్ ప్రదాన రహదారిపై పోలీస్ స్టేషన్ వద్ద కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన చెక్ పాయింట్‌లో వాహనాలు తనిఖీ చేయుటలో బాగంగా శుక్రవారం ఒక్క రోజే కోటి 51 లక్షల 79 వేలు పట్టుకునీ సిజ్ చేసినట్లు ఆర్డీవో శ్రీరాములు, సీఐ రాఘవేందర్‌రెడ్డి, తహసిల్దార్ దివ్యారెడ్డిలు విలేకరుల సమావేశంలో తెలిపారు. సీఐ రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజులుగా కొండమల్లేపల్లి చెక్‌పాయింట్ వద్ద ఎస్ఐ వీరబాబు ఎస్ఎఫ్‌టీ టీం సమక్షంలో వాహనాల తనిఖీ చేస్తుండగా అక్రమంగా ఆధారాలు చూపకుండా తరలిస్తున్న డబ్బులు పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. చింతపల్లి మండలం వెంకటేశ్వర కాటన్ మిల్లుకు సంబంధించి మిల్లు డైరెక్టర్ వెంకట నారాయణ, శ్రీనివాసరావు బైక్‌పై అనుమానస్పదంగా బ్యాగులు పెట్టుకుని పోతుండగా సిబ్బంది వాహనం తనికీ చేయగా భారీ మొత్తంలో నగదు బ్యాగులో ఉండగా ఆ బ్యాగులను పోలీస్ స్టేషన్ లోపలికి తీసుకొచ్చి తనిఖీ నిర్వహించామని కోటి 50 లక్షలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. మరో ఇద్దరి వద్ద కొండమల్లేపల్లి మండలం పెల్లిపాకుల గ్రామానికి చెందిన హైమావతి వద్ద వాహనాల తనిఖీలో భాగంగా 94,500 గుర్తించామని మరో వ్యక్తి వికాస్ గంగోపాధ్యయ వద్ద 84,500 గుర్తించి పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఆధారలు చూపితే జిల్లా అధికారులు వారికి నగదు రిటర్న్ చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, సీఐ, తహసిల్దార్, ఎస్ఐతో పాటు రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎంపీవో వెంకన్న పాల్గొన్నారు.

సూర్య



# మందులకు టికెట్ ఇస్తే కాంగ్రెస్‌దే గెలుపు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః మండలంలోని చింతకుంట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజల ఆహ్వానం మేరకు వారి గ్రామంలో సమవేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్ధిగా మా స్తానిక బిడ్డ మందుల సామెల్‌కు టికెట్ ఇచ్చినట్లయితే కాంగ్రెజ్ జెండా భుజనా వేసుకుని లంబాడి తండాలు మొత్తం తిప్పుతాం మా ఊరు మొత్తం ఓట్లు వేసి గెలిపించుకుంటామని మద్దతు తెలిపారు. మందుల సామేల్‌కు కాంగ్రెస్ అధిష్టానం అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్పతి, జటోత్‌మోహన్ బాలాజి, మంగిలాల్ సక్రుబాయ్, వీరమ్మ, చిన్నబోయిన నందు, శ్రీను, సోమయ్య, సౌదా వినోద్, లాదినేని నాగయ్య, సతీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన టాస్క్ శిక్షణ తరగతులు



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. టాస్క్ ట్రైనర్ వి రాకేష్ మాట్లాడుతూ పైథాన్, డిజాగో అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. శిక్షణతో విద్యార్థులకు ఉద్యోగావకాశాలు మెరుగవుతాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ నాగార్జునరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డు బాబాసాహెబ్ గూడెంలో సింగం లింగయ్య యాదవ్, 10 వార్డుకు చెందిన కందాల లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా శుక్రవారం స్ధానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి మృదేహలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుంటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

# జిల్లాలో టీబీ టెస్టులు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పివర్ టెస్టులు విధిగా అన్ని ఆసుపత్రుల్లో చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహనలో బాగంగా 80 సం.లు పైబడిన వృద్దులు, అంగవైకల్యం, దివ్యాంగులకు, కోవిడ్ రోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే సౌకర్యం ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. నడవలేని స్తితిలో వారికి, కోవిడ్ రోగులకు ఎన్నికల అధికారులు పామ్ 12డి అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డీఎంహెచ్‌వో కొండల్‌రావు, జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఆలస్యం...అమృతం... విషమా....?

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీచే అవకాశం లేకపోలేదు. కేవలం గ్యారంటీ పథకాలపై అధిష్టానం ఫోకస్ చేస్తున్నారు. కర్ణాటక ఫార్ములాతో ఆరు గ్యారంటీ పథకాలపై గట్టి నమ్మకంతో ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, నాగార్జునసాగర్, మునుగోడు, నకిరేకల్, ఆలేరు, కోదాడ, హుజూర్‌నగర్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ నుంచి టికెట్ ఆశించే అభ్యర్థులు ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తే తమ పేర్లు గ్యారంటీగా ఉంటాయని వారు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. నియోజక వర్గాల్లో ఆరు గ్యారంటీపథకాలపై గ్రామ గ్రామాన పార్టీ శ్రేణులు సైతం విస్త్రతంగానే ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఆరు రకాల పథకాలను ప్రజలకు అందించేందుకు పార్టీ అధి నాయకులు ప్రకటించారు. అధికారంలోకి వస్తే తక్షణమే అమలు చేస్తామని పేర్కొంటున్నారు. అభ్యర్థుల పేర్లను ప్రకటించకపోయినా కొంత మంది కాంగ్రెస్ ప్రతినిధులు ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులను ప్రకటించకపోయినప్పటికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉత్తమ్ పద్మావతి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కుందూరు జానారెడ్డి, బీర్ల ఐలయ్య, వేముల వీరేశం, చలమల్ల కృష్ణారెడ్డిలు గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలకు వివరించడంతో పలు కుల సంఘాల పెద్దలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారం చేపడుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పిస్తున్నారు. అధికార బీఆర్‌ఎస్ పలు సంక్షేమ పథకాలు పెట్టినప్పటికి అవి పూర్తి స్థాయిలో ప్రజలకు అందక పోవడంతో పలువురు వ్యతిరేకతతో ఉన్నారు. దళిత బంధు, బీసీ బందు, రైతు బందు, రైతు రుణమాఫీ, గృహలక్ష్మి అర్హులకు అందకపోవడంతో ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. ప్రభుత్వ వ్యతిరేకతను కాంగ్రెస్ సొమ్ము చేసుకుంటేనే అధికారంలోకి వచ్చే అవకాశం లేకపోలేదు. గతంలో మాదిరిగానే నామినేషన్ల సమయానికి స్వల్ప వ్యవధికి ముందుగా అభ్యర్థులు ప్రకటించిన టికెట్లు కేటాయించిన టికెట్ దక్కని అభ్యర్థులు రెబల్‌గా మారి ఓట్లు చీల్చడం లేదా ఇతర పార్టీలకు వెళ్లే అవకాశం ఉంటుంది. దీని ద్వారా ఆలశ్యమనేది కాంగ్రెస్ పార్టీకి విషమంగా మారే అవకాశాలు లేకపోలేదు.

# అవకాశమొచ్చింది బీసీలంతా ఏకమవుదాం

(మొదటిపేజీ తరువాయి)

రెండు కులాల సొత్తో కాదన్నారు. మేము బీఫాం అడుగటంలో ధర్మం న్యాయం ఉందన్నారు. బీసీల దగ్గర డబ్బులు లేవని రాజకీయాలు తెలియవని హేళన చేస్తున్నారు. అలాంటి వారికి ఓటుతో తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందల కోట్లతో బయల్దేరడానికి దొంగలుసిద్ధమయ్యారని, వారు డబ్బుల సంచులు చూసి మోసపోవద్దన్నారు. సమయం రాగానే పని బట్టాలన్నారు. ఉన్న ఎమ్మెల్యే నల్లగొండ ప్రజలకు దూరమైతే ప్రతిపక్షంలో ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఐదేళ్లు నల్లగొండ నియోజక వర్గం పట్టించుకోకుండా పోయి ఇవ్వాల మరల కుర్చి కావాలని ఆరాట పడుతున్నాడని ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేసాడు.

# కట్ల నాగమ్మ మృతి బాధాకరం

## - ఒంటెద్దు నరసింహారెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కట్ల నాగమ్మ మృతి బాధాకరమని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సభ్యులు ఒంటేద్దు నరసింహారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామ బిఆర్‌ఎస్ అధ్యక్షులు కట్ల నాగార్జున సతీమణి కట్ల నాగమ్మ ఇటీవల మరణించగా శుక్రవారం వారి స్వగృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ఆ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, స్థానిక సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, మామిడి పరందాములు, చిట్టెపు నారాయణ రెడ్డి, దంతాల వెంకన్న, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్, ఎంపీటీసీ నాగరాజు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

# గాదగొని మహేష్ మృతి చాలా బాధాకరం కేతావత్ భీల్యానాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొడకోండ్ల గ్రామానికి చెందిన గాదగోని మహేష్ గుండెపోటుతో మరణించారు. దేవరకొండ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిఆర్‌ఎస్ నాయకులు కేతావత్ భీల్యానాయక్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజపల్లి నిరంజన్ గౌడ్, సుమన్ నాయక్, చింతల మదార్, మేగుతాల దుర్గయ్య, అశోక్, గడ్డం శేఖర్ గౌడ్, వెంకటయ్య, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్




పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పోచంపల్లి బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోండి ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందిస్తున్న పోచంపల్లి బ్యాంకు ఖాతాదారులందరికీ ఒక్క లక్ష రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం ఎంతో ఉపయోగకరమని పెన్‌పహాడ్ మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ తెలిపారు. అనంతారం గ్రామానికి చెందిన మెండు సైదిరెడ్డి విద్యుత్ తీగల తగిలి మృతి చెందగా వారి తల్లి మెండు జయమ్మకు శుక్రవారం లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కును పోచంపల్లి బ్యాంకు ద్వారా అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు శాఖ మేనేజర్ ఎం.శ్రీకిషన్ మాట్లాడుతూ కస్టమర్లకు పోచంపల్లి బ్యాంక్ అంది స్తున్న సేవలకు గాను జాతీయస్థాయిలో ఉత్తమ బ్యాంకుగా అవార్డును పొందడం జరిగిందని తెలిపారు. తమ బ్యాంకు డిపాజిట్ దార్లకు అత్యధిక వడ్డీని చెల్లిస్తు న్నట్లు, వ్యవసాయదారులకు, చేతివృత్తుల వారికి, వ్యాపారస్తులకు అతి తక్కువ వడ్డీకే వారి అవసరాల మేర రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది టీ.క్రాంతి కే.మల్లికార్జున్ బి.కవిత వి.శృతి, జి.సైదులు, జి.నీరజ్ కుమార్, పి.హిందూ కుమార్ ప్రమీల పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## ఎస్సై..ఏం ఏడుకొండలు..

నడిగూడెం, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని ఎస్సై ఎం ఏడుకొండలు సజాపుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు.ఉన్నత అధికారుల ఆదేశాల ప్రకారం అన్ని గ్రామాలలో నిఘా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఎలాంటి పత్రాలు లేకుండా50 వేలకు మించి నగదు తీసుకెళ్తే నగదు స్వాధీనం చేసుకుంటామని ఎస్సై ఏడుకొండలు తెలిపారు.ఎన్నికల కోడ్ దృష్ట్యా ప్రతి ఒక్క వెహికల్‌ని తనిఖీ చేస్తామని తెలిపారు.



# పోలీసుల విస్తృత తనిఖీలు

## నగదు పట్టివేత





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ రిజర్వాయర్ వద్ద పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ మాల్ చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీల్లో రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం మాడుగుల గ్రామానికి చెందిన ఎరుకల వెంకటేష్ గౌడ్ అనే వ్యక్తి 90 వేల రూపాయలు తీసుకెళ్తుండగా, సరైన సమాచారం లేకపోవడంతో సీజ్ చేసి ఎన్నిక అధికారులకు అప్ప చెప్పినట్టు ఆయన తెలిపారు. ఎవరైనా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల కన్నా పైన ఉన్న వారు సరైన పత్రాలు చూపించాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు. ఏఎస్ఐ చంద్రారెడ్డి, ఎస్ బి.జానకి రాములు, చింతపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



**చిట్యాల :** చిట్యాలలో ఎన్నికల నిబంధనల అనుగుణంగా శుక్రవారం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులో చిట్యాల పోలీసు సిబ్బంది తనికీ చేస్తుండగా ఆర్టీసి బస్‌లో తణికి చేయగా లక్షా 90 వేలు ఎలాంటి పత్రాలు లేకుండా తీసుకెళుతున్న విజయవాడ వాసి గంగవరపు జకరయ్యనుపోలీసులు పట్టుకుని నగదును పోలీస్ స్టేసన్‌కు తరలించి సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు.

**మద్యం పట్టివేత.....**

పోలీసుల తనిఖీలో భాగంగా వనిపాకల రోడ్డులో లక్ష్మి తిరుపతమ్మ కిరాణ షాపు బెల్టు షాప్ ఏర్పాటు చేసి మద్యం నిల్వ ఉంచారని తెలియగా వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో కిరానా షాపులో తనిఖీ చేయగా 13,770 విలువ గల మద్యం గుర్తించి సీజ్ చేసామన్నారు.



**మునుగోడు :** ఎన్నికల నియామానుసారం నిబంధనల కనుగుణంగా శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా చౌటుప్పల్ రోడ్డు వద్ద నారాయణపురం మండలం సర్వేలుకు చెందిన వేనుముల ప్రశాంత్‌రెడ్డి అనే సాప్ట వేర్ ఇంజనీరు కారును చెక్ చేయగా అందులో రెండు లక్షలు లభించినట్లు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా నగదుతీసుకెళ్లరాదన్నారు.

# వృద్దులకు ఇంటి వద్ద నుండి ఓటు వేసే హక్కు

## బిఎల్‌ఓలు పారమ్ 12డిలో ధరకాస్తు చేయాలి

## తహసీల్దార్ తిరుతపతయ్య

డిండి, మేజర్‌న్యూస్ ; జర్గబోయె అసెంబ్లి ఎన్నిల్లో మంచానికే పరిమితమైన వృద్ధ ఓటర్లు తమ ఇంటి వద్దనుండి ఓటు ను వినియోగించుకునే ఆవకాశాన్ని ఎన్నికల కమీషన్ ఇచ్చిందని దాన్ని ప్రతి ఒక్కరు వినయోగించుకోవాలని తహసీల్దార్ తిరుపతయ్య శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదావకాశాన్ని బిఎల్‌ఓలు తమ పరిదిలోని కేంద్రాల్లో వున్న వారిని ముందుగానే గుర్తించి పారమ్ 12 డి నింపి తహసీల్దార్‌కు ధరకాస్తు చేయాలని ఆదేశించారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

## చింతపల్లి ఎస్ఐ డి.సతీష్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ఎలక్షన్ కోడ్ ఉన్నందున చింతపల్లి మండలంలో వివిధ గ్రామాలలో ఉన్నటువంటి అన్ని బెల్ట్ షాపులు తప్పనిసరిగా మూసివేయవలసి ఉంటుంది అని చింతపల్లి ఎస్ఐ డి.సతీష్ రెడ్డి తెలిపారు. ఒకవేళ ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహించినట్లయితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఇట్టి ఉత్తర్వులను మండలంలోని బెల్టు షాపు నిర్వాహకులు అందరూ తప్పనిసరిగా పాటించవలసినదిగా చింతపల్లి ఎస్ఐ డి.సతీష్ రెడ్డి సూచించారు. కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు గ్రామాలలో బెల్ట్ షాపులు బందు చేస్తే మా కుటుంబాలు బాగుపడతాయని వివిధ గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ డి.సతీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికి కూడా గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు కోరారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మైనార్టీ స్కూల్ విద్యార్థి ఎంపిక



హాలియా, మేజర్‌న్యూస్ : సంగారెడ్డి జిల్లాలో ఈనెల 16, 17, 18, 19 తేదీలలో జరగబోయే అండర్ 19 రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అనుముల బాయ్స్- 1 విద్యార్థి కే.నాగరాజ్ ఎంపికైనట్ల స్కూల్ ప్రిన్సిపల్ పాశం వెంకట్ రెడ్డి తెలిపారు. పిఈటీ ఏ కొటేషన్ ప్రిన్సిపాల్ అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర స్తాయి కబడ్డీ పోటీలకు మా స్కూలు విద్యార్థి ఎంపిక కావడం చాలా సంతోషకరం అని అన్నారు. వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొని మంచి ప్రతిభను కనబరిచి మా స్కూలుకు జిల్లాకు మంచి పేరు తీసుకురావలని జాతీయస్థాయి క్రీడాలకఎంపిక కావాలని కోరారు. వారితో పాటు అధ్యాపక బృందం తదితరులు అభినందనలు తెలిపారు.

# సైదాపురం గ్రామంలో 11 మంది బైండోవర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సైదాపురం గ్రామంలో గతంలో ఎన్నికల సమయం, దసరా పండుగలలో జరిగిన కేసుల నేపథ్యంలో, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దని తాసిల్దార్ యాదగిరిగుట్ట సమక్షంలో 11 మందిని యాదగిరిగుట్ట పోలీసులు బైండోవర్ చేసినారు. అలాగే గ్రామంలో మద్యం అమ్మకాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఎవరైనా ఇట్టి బైండోవర్ని ఉల్లంఘించినచో చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక సీఐ యం.రమేష్, ఎస్ఐ రమేష్‌లు గురువారం గ్రామంలోని యువకులతో మీటింగ్ పెట్టినారు.



# బెల్టు షాపులపై దాడులు

## మద్యం బాటిళ్ళు స్వాదీనం



కనగల్, మేజర్‌న్యూస్ : మం డలంలోని ధర్వేశి పురం, చర్లగౌరారం గ్రామాల్లోని బెల్టుషాపులపై కనగల్ ఎస్ఐ అంతరెడ్డి, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. వీరి వద్ద నుంచి 90బీర్లు, 8పుల్ బాటిళ్ళు, 19ఆఫ్‌బాటిళ్లను పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ వివరించారు. దర్వేశి పురం గ్రామంలో మాద నర్సింహ్మా, చర్లగౌరారంలో కారింగు సత్తయ్య, చనగోని శ్రీనూ లపై కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్టు షాపులకు అనుమతులు రద్దుచేసినట్లు తెలిపారు. మద్యంను అమ్మితే కేసులతో పాటు తహసీల్దారు వద్ద బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా రవీందర్ జన్మదిన వేడుకలు



నిడమనూరు, మేజర్‌న్యూస్: జీఆర్‌ఆర్ పౌండేషన్ చైర్మన్ బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గడ్డంపల్లి రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన గురవయ్య యాదవ్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ కార్యక్రమాల ద్వారా భరోసా ఇచ్చిన రవీందర్‌రెడ్డి ఆదర్శనీయుడనర్నారు. ఈ కార్యక్రమంలో సిరిగిరి రాజశేఖర్‌రెడ్డి, పంగ శ్రీనుయాదవ్, సందీప్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సమరం, బొల్లం వెంకన్న పాల్గొన్నారు.

**గుర్రంపోడు :** బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు జీఆర్‌ఆర్ పౌండేషన్ చైర్మన్ గడ్డంపల్లి




రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో పౌండేషన్ డైరెక్టర్ మోర మధు యాదవ్ ఆద్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పౌండేషన్ సభ్యులు కేక్ కట్ చేసి రవీందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం యువజన నాయకులు నకినబోయిన సతీష్, నాగరాజు, జోగు రమేష్, బోయపల్లి సైదులు గౌడ్, ముష్టిపల్లి లింగస్వామి, షేక్ భాటియా, అంజి పాల్గొన్నారు.

# శ్రీ చరణ్‌తేజ్‌కు పలువురి ఆర్థిక సాయం అందజేత



రామన్నపేట, మేజర్‌న్యూస్: మండలంలోని బోగారం గ్రామానికి చెందిన ఏర్పుల మహేష్ కొడుకు చరణ్‌తేజ్ అనారోగ్యంతో బాదపడుతుండగా స్పందించిన గ్రామ సర్పంచ్ అంతటి పద్మ రమేష్‌గౌడ్ 5 వేలు, ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్యయాదవ్ 3 వేలు, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ 2 వేలు, అడ్వకేట్ కూనూరు శ్రీనివాస్‌గౌడ్ 2500, మేడి మురళికృష్ణ రైల్వే 2 వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు.

# చత్రపతి శివాజి యువసేన సంఘం ఏర్పాటు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తాటిపాముల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న చత్రపతి శివాజి యువసేన అనే యూత్ స్థాపించరు. ఇందకు యూత్ అధ్యక్షులుగా బీసు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు అంకెర్ల రాజు, కార్యదర్శిగా కారుపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మేకపోతుల ఉదయ్, కోశాధికారిగా రేగుల మనోజ్, సంయుక్త కోశాదికారిగా యామగాని సందీప్, గౌరవ సలహాదరుగా అంబటి సోమ శేఖర్, క్రీడాధికారిగా శివరాత్రి నవీన్, సాంస్కృతిక ఇన్‌చార్జిగా నక్క మహేష్, గార్లను చత్రపతి శివాజి యువసేన సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాలతో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం నిర్వహించిన ఆలయ అర్చకులు. శుక్రవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 9,96,515.

# రోడ్డు భద్రత పై అవగాహన

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట రోడ్డు భద్రతపై ఎస్ఐ నర్సింగ్ వెంకన్న గౌడ్ ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు నివారణ సూచనలు, హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, షీ టీమ్స్, మహిళల భద్రత రక్షణ, 100 డైల్ గురించి, సోషల్ మీడియా, సైబర్ నేరాల గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్ధాల గురించి, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా, గుట్కా గంజాయి వంటి అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది యాదగిరి, మురళిధర్ రెడ్డి, మంజుల, వెంకట నారాయణ, రమేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - బిజెపి ఆంధ్రప్రదేశ్ మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు పివి శ్యాంసుందర్ రావు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి కానున్న అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి గెలుపుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ బిజెపి మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు మరియు యాదాద్రి జిల్లా బిజెపి అధ్యక్షుడు పివి శ్యామ్ సుందర్ రావు అన్నారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కర్నాటి గార్డెన్ లో మండల అధ్యక్షుడు మేకల చొక్కా రెడ్డి పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యం అధ్యక్షతన ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు సూచించారు. రానున్న ఎన్నికలలో భువనగిరిలో బిజెపి జెండాను ఎగరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కర్నాటి ధనుంజయ, పాశం భాస్కర్, రాష్ట్ర చేనేత సెల్ కన్వీనర్ శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నర్సింగ్ రావు, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండిరాల సుశీల, జిల్లా అధికార ప్రతినిధి కొంతం శంకర్ గౌడ్, బిజెపి నాయకులు గూడూరు నరోత్తం రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కేసారం కృష్ణారెడ్డి, ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రచ్చ సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శేఖర్, వల్లందాస్ మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి పల్లెకాడి బసవయ్య, మండల కార్యవర్గం, పట్టణ కార్యవర్గం, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిశోర్ హ్యాట్రిక్ గెలుపు తథ్యం : సీతయ్య



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిశోర్ హ్యాట్రిక్ గెలుపు తధ్యమని, ప్రతి కార్యకర్త బూత్ స్థాయి నుంచి అందని కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిశోర్‌ను గెలిపించడం కోసం కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కిశోర్ నివాసంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 17న మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో జరిగే బూత్ ఇంఛార్జీలు, వంద ఓట్ల ఇంఛార్జీల సమావేశానికి కార్యకర్తల విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇట్టి సమావేశానికి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఈనెల 29న సీఎం కేసీఆర్ బహిరంగ సభకు మండలంలోని ప్రతి బూత్ నుంచి 200 మందికి తగ్గకుండా కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని ప్రతి ఒక్కరికి వివరించి గ్రామాల్లో పర్యటించాలని కోరారు. గెలుపు కోసం విధి విధానాలను వివరించారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్, దుర్గయ్య, పులుసు వెంకటనారాయణ గౌడ్, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని రమేష్ గౌడ్, గోపగాని శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు

# రెండు జాతీయ అవార్డులు ప్రధానం




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2022 -23 ఆర్థిక సంవత్సరానికి గాను గురువారము గోవాలో నిర్వహించిన జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో 750 డిపాజిట్ల సైజులో ఉత్తమ సహకార బ్యాంకుగా పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రెండు జాతీయ అవార్డులను గెలుపొందినట్లు బ్యాంకు చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం, సీఈవో సీత శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ అవార్డులను రిజర్వ్ బ్యాంకు మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ రత్నాకర్ దేప్లే చేతుల మీదుగా చైర్మన్, పాలకమండలి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తంగా 2022 -23 ఆర్థిక సంవత్సరానికి గాను బ్యాంకు ఐదు జాతీయ అవార్డులను గెలుపొందినట్లు తెలిపారు. ఈ అవార్డులు గెలుపొందడానికి ముఖ్య కారణం ఖాతాదారులు బ్యాంకు పై కనబరిచిన విశ్వాసము, సిబ్బంది నిబద్ధతతో పని చేయడం వలన అని అన్నారు. ఖాతాదారులకు మరింత మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 18న ఎల్బీనగర్ పట్టణంలో, నవంబర్ మాసంలో హయత్ నగర్ పట్టణంలో నూతన బ్రాంచ్ లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పూన్న లక్ష్మీనారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ నూతన గ్రామ కమిటీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన బిఆర్ఎస్ గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే బీరు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి పిట్టల రాజు, యువజన విభాగ అధ్యక్షులు ఉచ్చంతల రమేష్, ప్రధాన కార్యదర్శిగా దాసరి శ్రీకాంత్, గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలందరూ సభ్యులు ఏకపక్ష నిర్ణయం తీసుకోగా మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు మీట్ట వెంకటయ్య, చోల్లేరు సర్పంచ్ తోటకూరి బీరయ్య, పల్లేపాటి బాలయ్య, ఉప సర్పంచుల ఫోరం కన్వీనర్ రేపాక స్వామి కసావ్ శ్రీనివాస్ ఎన్నికైన వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోటే రమేష్, దుద్దులు రాజు, చల్లూరి రామస్వామి, దేవరుప్పల నరేందర్, సీనియర్ నాయకులు కార్మికుల కిష్టయ్య, చల్లూరి స్వామి, శిక నర్సింహాలు, వేముల మాధవరెడ్డి, గిరెడ్డి దామోదర్ రెడ్డి, కర్రె చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు కృష్ణారెడ్డి భాస్కర్ కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రం తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్‌కేశవ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః మండంలోని ఇంద్రపాల్ నగర పోలింగ్ కేంద్రాన్ని నకిరేకల్ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి పాటిల్ హేమంత్ కేశవ్ అకస్మిక తనిఖీ చేసారు. పోలింగ్ స్టేషన్ బిల్డింగ్‌లోని టాయిలెటు, ప్యాన్ ఇతర సౌకర్యాలను పరిశీలించారు. మండలంలోని సరిహద్దును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జి.లాల్‌బహదూర్, ఎంపీడీవో జి.జలందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.డి. రసూల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక




రామన్నపేట, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శుక్రవారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గురజాల మహేష్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు పోతరాజు సాయికుమార్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎం.డి. అమీర్, బత్తుల వెంకటేశం, కొమ్మాయిగూడెం బీఆర్ఎస్ అధ్యక్షులు బుర్ర శ్రీశైలం పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం



నల్లగొండటౌన్, మేజర్‌న్యూస్ ః ప్రజల పక్షాన పోరాడేది సీపీఎం అని సిపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. ఆమె సీపీఎం మండల కమిటీ సమావేశంలో మాట్లాడాడారు. ప్రజా వ్యతిరేక పార్టీలను ఓడించి సీపీఎంను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందుల సైదులు, లింగస్వామి, అక్రమ సుల్తానా, మారయ్య, ముత్యాలు, లింగయ్య పాల్గొన్నారు.

# ఓబీసీ సెల్ అధ్యక్షునిగా గుణగంటి రాజు



నకిరేకల్, మేజర్‌న్యూస్ః నకిరేకల్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షునిగా గుణగంటి రాజు గౌడ్‌ను నియమిస్తున్నట్లు నల్లగోండ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు జిల్లాపల్లి పరమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం జిల్లాపల్లి పరమేశ్ గుణగంటి రాజుకు నియామక పత్రాన్ని అందజేశారు.

# అవినీతిని అంతం చేస్తా

## అధికార, ప్రతిపక్ష పార్టీలకు యువత బుద్ధి చెప్పాలి

## డాక్టర్ అంజి యాదవ్







కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో అవినీతిని అంతం చేస్తానని డాక్టర్ అంజి యాదవ్ చెప్పారు. పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో అంజన్న యువ సమ్మేళనం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. హాజరైన యువత, ప్రజలతో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. కోదాడ రాజకీయాల్లో నూతన వ్యవస్థకు యువత శ్రీకారం చుట్టాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించేందుకు యువత తమ వంతు పాత్ర పోషించాలని కోరారు. రాజశేఖర్ నాయుడు, సైదులు, టాకూర్, సతీష్, హరీష్, లక్ష్మణ్, సురేందర్ చారి, వెంకన్న, మహేష్, రమేష్, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా పేలపుడి బాలకృష్ణ



హాలియా, మేజర్‌న్యూస్ : అక్టోబర్ 13 తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా హాలియా నిడమనూర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ హాలియా మున్సిపాలిటీ పరిధిలోని దివ్యశ్రీ రైస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్ట్‌నర్ అయిన పేలపూడి బాలకృష్ణ నియమించడం జరిగినది. శుక్రవారం సూర్యాపేటలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్. తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కమిటీ కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణను నియమిస్తున్నట్లు ప్రకటించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలను నెరవేరుస్తానని ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామన్నారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్, జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు మిల్లర్లు అందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణను రాష్ట్ర బాధ్యులు కర్నాటి రమేష్. రేపాల మధుసూదన్, జిల్లా బాధ్యులు చిట్టిపోలు యాదగిరి సోమ నరసయ్య, నాగభూషణం, గౌరు శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, మహేందర్, సూర్యనారాయణ, హనుమంతు, కేశవరెడ్డి, వెంకన్న, శ్రావణ్ కుమార్, వెంకటరమణ చౌదరి, సంతోష్ రెడ్డి, నారాయణ, ఇంద్రారెడ్డి, విశ్వనాథం, ఈదయ, బుచ్చయ్య, సంతోష్ తదితరులు అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయాలి

## అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్




నల్లగొండ జిల్లా బ్యూరోః జిల్లాలో వానకాలం సాగైన వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం కలెక్టరేటులో 2023-24 ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో 213 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అందులో ఐకేపీ ద్వారా 91, పీఏసీఎస్‌ల ద్వారా 116, వ్యవసాయ శాఖ ద్వారా 6 కొనుగోలు కేందాలున్నాయన్నారు. గ్రేడ్ ఎ ధాన్యానికి 2203, కామన్‌గ్రేడ్‌కు 2183 రూ. చెల్లించాలని, కొనుగోలు కేంద్రాల్లో 20 నుంచి 30 టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన వేయింగ్, మాయిచ్చరైజింగ్ మిషన్లను మార్కెట్ అధికారులు సమకూర్చాలని, ట్యాబ్‌లు అందించి కొనుగోలు కేంద్రాలను ట్యాగింగ్ చేయాలన్నారు. పౌర సరపర డిప్యూటీ తహసిల్దార్లతో కొనుగోలు కేంద్రల సిబ్బంది సమన్వయంతో చేసుకోవాలని, సమస్యలు ఉంటే స్తానిక తహసిల్దార్‌ను సంప్రదించాలని ఆదేశించారు. రైతులను ఇబ్బందులకు గురి చేసినట్లు తమ దృష్టికి వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డీఎం నాగేశ్వరరావు, వ్యవసాయ జేడీ శ్రవణ్‌కుమర్, అధికారులు కిరణ్‌కుమార్, కాళిందిని పాల్గొన్నారు.

# ప్రపంచ దృష్టి దినోత్సవం



నల్లగొండ అర్బన్, మేజర్ న్యూస్ ః నల్లగొండలోని ఎన్జీ కాలేజిలోశుక్రవారం ఘనంగా దృష్టి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. పుల్లారావు వాకర్స్, క్రీడాకారులకు దృష్టిలోపాలు, నేత్రదానం, కంటి జబ్బులు నివారణ తదితర వాటిపై అవగాహన కల్పించారు. దీనికి సంబందించిన పోస్టర్లను ఆయన అందజేసారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రసాద్, వెంకన్న, మల్లయ్య, వెంకటరెడ్డి, మట్టయ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః ఆలేరు నియోజక వర్గంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ తునుకోజు అశోక్, ఉదయ్‌రెడ్డి, కొడపాక రాముడు, వేముల దశరథ, కందుకూరి నరేష్, ఆరె శేఖర్‌తో పాటు 150 మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడపాటి మధుసూదన్‌రెడ్డి, ధనావత్ శంకర్‌నాయక్, ధనావత్ భాస్కర్‌నాయక్, కోమరిసెట్టి నర్సింహులు, చాడ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్య



# కోదాడ నియెజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల





కోదాడ నియెజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా బీసీ విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాలు ఏక గ్రీవంగా ఎంపిక చేసాయ. శుక్రవారం మునగాల పబ్లిక్ స్కూల్‌లో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలంపల్లి సుధాకర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఆర్ కృష్ణయ్య యాదవ్ నాయెజకవర్గ ప్రజలు మద్దతు తెలపాలని అన్నారు. అనంతరం పచ్చిపాల రామకృష్ణ యాదవ్ మాటాడుతూ విద్యార్థులు నిరుద్యోగుల కోరక మేరకు కోదాడ నియెజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తాన న్నారు. త్వరలో గడపగడపకు తిరిగి బలహీన వర్గాల వారికి ప్రతినిధిగా ఉంటానని ప్రతి సమస్యపై పోరాటం చేస్తానన్నారు. ఈ కార్యదర్శి మాగంటి వీరేందర్, మునగాల మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడు బత్తుల కిరణ్, చిలుకూరు మండలం యువజన అధ్యక్షుడు నరేష్ చారి, విద్యార్థి నాయకులు అలవాల నరేష్ గౌడ్, దొంతగాని నాగేశ్వరరావు, సురగని పరుశురాం, నవీన్, సతీష్, గడ్డం లక్ష్మీనారాయణ, మండవ శ్రీను రాంబాబు, శంకర్, సతీష్, జనార్దన్, మల్లయ్య తదితరులు పాల్లొన్నారు.

# గురవమ్మ మృతి బాధకరం...

## బొల్లం మల్లయ్య యాదవ్



నడిగూడెం, మేజర్‌న్యూస్ : దున్న గురవమ్మ అకాల మరణం బాధాకరమని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు దున్న వీరబాబు తల్లి దున్న గురవమ్మ మృతిచెందగా శుక్రవారం మృతురాలి పార్దేవదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బడేటి చంద్రయ్య. బోనగిరి ఉపేందర్. దున్న సుధాకర్. దాసరి శ్రను, దున్న రవి, షక్ జలీల్ హమ్మద్ బొల్లం శ్రీను మేకల వీరబాబు. కాసాని సతీష్. కాసాని శివకృష్ణ. గజి అప్పారావు. నక్క సైదులు. బడుగుల వెంకటేశం, జానిమియా. ఉదయ్. మేకల వీరేశం. పాతకోట్ల రవి. తదితరులు పాల్లొన్నారు.

# వెహికిల్ చెకింగ్‌లో 98వేలు స్వాదీనం

కనగల్, మేజర్‌న్యూస్ః ఎన్నికల కొడ్ అమలులో ఉన్నందున కనగల్ పోలీసులు వెహికిల్ చెకింగ్ శుక్రవారం నిర్వహిస్తుండగా గుర్రంపోడ్ మండలం నుంచి నల్లగొండ వెలుతున్న వాహణంను చెకింగ్ చేయగా రూ. 98,320లు అతని వద్దనుంచి మొతంను స్వాదీనం చేసుకున్నట్లు వివరించారు. డబ్బులను సీజ్‌చేసి డీటీ ఓ నల్లగొండకి విచారణ నిమిత్తం అందజేసినట్లు తెలిపారు.

# రైతుల పై బ్యాంకర్ల ఆగడాలను అరికట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రైతు బంధు, రైతు రుణ మాఫీల డబ్బుల విషయంలో బ్యాంకులకు వెళ్లిన రైతులపై బ్యాంకర్ల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని వాటిని అరికట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. మల్లేపల్లి మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంకు మేనేజర్‌కు రైతు రుణ మాఫీ సమస్యలపై వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రైతు బందు, రైతు రుణ మాఫీ సంతకం వచ్చిన తర్వాత పైసలు బ్యాంకుల నుంచి రైతు చేతికి వచ్చే సరికి బ్యాంకులలో రైతులు రకరకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురించింది అన్నారు. పీఏపల్లి మండల కేంద్రంలో ఏపీజీవీబీ బ్యాంకులో రైతుల గోస ఘోరంగా ఉందన్నారు.

# ఎన్నికల నిర్వహణలో సరిహద్దుల వద్ద తనిఖీలు చేపట్టాలి

## కలెక్టర్ ఆర్.వి. కర్ణన్





అడవిదేవులపల్లి/దామరచర్ల, మేజర్‌న్యూస్ : ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల అధికారుల తనిఖీలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. బుధవారం జిల్లాలోని అడవిదేవులపల్లి మండలం చిట్యాల గ్రామం సాగర్ టెయిల్‌పాండు వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును తనిఖీ చేసారు. దామరచర్ల మండలం వాడపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టును తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల నియామవలి అమలులో ఉన్నందున విధులు కేటాయించబడిన అధికారులు బాద్యతగా వ్యవహరించాలని తెలిపారు. చెక్ పోస్టుల వద్ద నగదు, మద్యం తదితర ఓటర్లను ప్రలోబ పెట్టే అంశాలు తరలింపు జరగకుండా ప్రతి వాహనం తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. అడవిదేవుపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. మండలంలో పోలింగ్ బూత్‌ల గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో చెన్నయ్య, డీఎస్పీ పి. వెంకటగిరి పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న రాజశేఖర్‌రెడ్డి




వలిగొండ, మేజర్‌న్యూస్ః వలిగొండ మండల కేంద్రానికి చెందిన కౌకుంట్ల రాజశేఖర్ రెడ్డి వైఎస్ఆర్ తెలంగాణ పార్టీలో చురుగ్గా పాల్గొని తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలనను ప్రజలకు తెలియజేస్తు అదే విధంగా గతంలో వై.ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలక్క ఆశీర్వదించి నాకు టికెట్‌ఇస్తే నియోజక వర్గ ప్రజలకు సేవ చేస్తానన్నారు. వైఎస్ ఆర్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కరకాల రమేష్, జినికుంట్ల వెంకటేష్, గడ్డం భాస్కర్‌గౌడ్, అఖిల్, సందీప్, భాస్కర్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న బీజీఆర్ ఫౌండేషన్



నకిరేకల్, మేజర్‌న్యూస్ః నిరుపేద కుటుంబానికి బీజీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. నకిరేకల్ మండలం మర్రురు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన చిలుకూరి పవన్ అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచ్చుపల్లి గంగాధర్ రావు కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం శుక్రవారం తన ఫౌండేషన్ ద్వారా రూ. 15వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి సతీష్ గౌడ్, పుట్ట భాస్కర్, జానయ్య, భీమనపల్లి సైదులు, నగేష్, యాదయ్య, సంగం చింటూ, న ర్సింగ్ ఉపేంధర్, శివాజి, నక్కల నాగరాజ్, మహేష్, పబ్బతి మహేష్, కె గణేష్, పుట్ట కృష్ణ, సైదులు, నాగార్జున, శ్రీధర్, మురళి, గోపి, దూదిమెట్ల మహేష్, కుషల్, పుట్ట సైదులు, నర్సింగ్ సైదులు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభా స్థలి పరిశీలన



మునుగోడు, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా ఈ నెల 26న మండల కేంద్రంలో చౌటుప్పల్ రోడ్డులో జరిగే బహిరంగ సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నట్లు సీఎం నివాస అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా శుక్రవారం సీఎం సభా స్తలిని నల్లగొండ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి పరిశీలించినట్లు మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బద్రత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు చండూరు సీఐ వెంకటయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

యాదవ రాజ్యాధికార సాధన సమితి

# నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మన్నెం వేణుయాదవ్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మన్నెం వేణు యాదవ్‌ను యాదవ రాజ్యాధికార సాధన సమితి హుజూర్‌నగర్ నియోజక వర్గ ప్రధాన కార్యదర్శిగా ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ నియమించారు.

# బీఆర్ఎస్ గెలిస్తే సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే



చిట్యాల, మేజర్‌న్యూస్‌: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మవద్దని బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ పంక్షన్ హాలులో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ లింగయ్య గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, బెల్లి సత్తయ్య, పందిరి గీత, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, గుండబోయిన సైదులు, వనమా వెంకటేశ్వర్లు, జగిని బిక్షంరెడ్డి, రంగా వెంకన్న, షీలా సత్యనారాయణ, జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్ట శేఖర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిషోర్‌ను గెలిపించాలి



నాగారం, మేజర్‌న్యూస్‌: తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బూత్ కన్వీనర్లు, వార్డు ఇన్‌చార్జిల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు కష్టపడి పని చేసి బీఆర్ఎస్‌ను మరల అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని అంబయ్య, కేశగాని అంజయ్య, యానాల రామిరెడ్డి, దోమల బాలమల్లు, ఈదుల కిరణ్, శ్రీనివాస్, కూరం వెంకన్న, ముకుందారెడ్డి, చిప్పలపల్లిరాములు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారానికి వాహనాలు సిద్ధం



దేవరకొండ, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ వాహనాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఆదివారం సీఎం కేసీఆర్ మ్యానిపేస్టో విడుదల, హైదరాబాద్లో సమావేశం అనంతరం ప్రచారం చేయనున్నటన్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కనగల్, మేజర్‌న్యూస్ : మండలంలోని లింగోటం గ్రామ వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను కనగల్ ఎస్ఐ నర్ర అంతరెడ్డి పట్టుకున్నట్లు శుక్రవారం తెలిపారు.పట్టుపడిన ట్రాక్టర్‌ను సీజ్‌చేసి యాజమానిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. అనుమతులు లేనిదే ఇసుకను రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# 70 ఎకరాల పంట నష్టం అని రైతుల ఆవేదన



పాలకవీడు, మేజర్‌న్యూస్‌: ఎన్ఎస్‌పీ అధికారుల నిర్లక్ష్యంతో సుమారు 70 ఎకరాల వరి పంట పొట్ట దశలో ఉండగా నష్టం జరిగిందని రైతులు తెలిపారు. ఎల్9,14, ఆర్3,9 చానల్‌కు డివిజన్ అధికారి నీటిని విడతల వారి విడుదల చేయగా ఆర్15 కింద పని చేసే నరసింహ ఇతనికి జాన్‌పాడ్ మేజర్ కింద ఆర్.15 మైనర్లకు అధికారులు నీటని విడుదల చేసారు. పైన తెలిపిన లస్కర్లు ఎల్14 దగ్గర విధులకు అధికారులు ఆదేశించగా ఇతను ఆర్12త్ ఆర్, 15 గాకుండా ఎల్ 14 రైతులకు సహకరించినందున 15 మైనర్ కింద ఉన్న పొట్ట దశలో పొలం ఎండిందని రైతులు బానావత్ నాగేశ్వరరావు, సక్రు, శ్రీను, హనుమ, సైదులు ఆవేదన వ్యక్తం చేసారు.

# 150 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్‌: తిరుమలగిరిసాగర్ మండలానికి చెందిన 150 కుటుంబాలు శుక్రవారం సాయంత్రం డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అధ్యక్షతన సాగర్‌లోని జానారెడ్డి నివాసంలో కుందూరు జైవీర్‌రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్‌లో చేరారు. మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణానాయక్, మునినాయక్, సర్దార్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీలో చేరారు. చేరిన వారిలో సప వత్తు కిచ్చనాయక్, సపవత్ సైదా, జటావత్ హరినాయక్ ఉన్నారు. కార్యక్రమంలో శంకర్‌నాయక్, బుర్రిరాంరెడ్డి, తుమ్మల రంగారెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ చేసిన ఎస్ఐ

ఆత్మకూర్‌ఎం, మేజర్‌న్యూస్‌: మండల పరిధిలోని కపిరాయిపల్లి స్టేజీ వద్ద ఏర్పాటు చేసిన స్టాటిస్టికల్ కేంద్రం వద్ద ఎస్ఐ నాగరాజు వాహనాలు తనికీలు చేసారు. ఆయన మాట్లాడుతూ వాహనాదారులు 50 వేలకు మించి ఎక్కువ డబ్బులు తీసుకుని వెళుతున్న వారు సంబంధించిన రసీదు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆధారలు లేకపోతే సీజ్ చేస్తామన్నారు.

# ఆలేరు గడ్డపై మూడోసారి ఎగిరేది గులాబి జెండానే

ఆలేరు, మేజర్‌న్యూస్‌: ఆలేరు గడ్డపై మూడోసారి ఎగిరేది గులాబి జెండానే అని బీఆర్ఎస్ విద్యార్థి విబాగం మండల కార్యదర్శి కూరెల్ల మణికుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుదన్నారు. ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారాలు పార్టీ నాయకులు, కార్యకర్తలు తిప్పికొట్టాలన్నారు. ఎమ్మెల్యే సునితను గెలిపించి మూడోసారి సీఎం అయ్యే కానుకను కేసీఆర్‌కు ప్రజలు ఇవ్వాలన్నారు.

# అట్టహాసంగా గురుకుల 9వ జోనలు క్రిడలు ప్రారబం

## క్రిడా నైపుణ్యతను సాదించాలి

## గురుకుల విద్యాధికారిణి ఓయస్‌డి ప్రశాంతి









డిండి, మేజర్‌న్యూస్ ; గురుకుల 9వ జోనలు క్రిడలు శుక్రవారం డిండి సాంఘీక సంక్షేమ గురుకుల ఆశ్రమ బాలికల పాఠశాలలో అట్టహాసంగా ప్రాంబమైనాయి. ఈ సందర్బంగా క్రిడలకు ముఖ్య అధికారిణిగా వచ్చేసిన ఓయస్‌డి ప్రశాంతి, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మలు జ్యోతి ప్రజ్జ్వలన చేసి క్రిడలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు విద్యార్ధినీలు క్రిడల పట్లా ఆశక్తని పెంచుకొవాలని, ఇ లాంటి క్రిడా పోటీల్లో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి పలువురి ప్రశంశలు పోందాలని సూచించారు. మీరు చదువుతున్న పాఠశాలలకు, మీ ప్రాంతాలకు మీ తల్లి దండ్రులకు పేరు తేచ్చి మీ భవిశత్తుకు బాంగారు బాటలు వేసుకొవాలని సూచించారు. ముఖ్య అథిదిలుగా పాల్గోన్నా స్తాని క తహసీల్దార్, తిరుతయ్య, ప్రభుత్వ జూనియర్ కాళాశాల ప్రిన్సపాల్ నర్సింహ్మా, ఐటిఐ ప్రిన్సిపాల్ మల్లయ్యలు మాట్లాడుతు, అన్ని రంగాల్లో నేడు మహిళలు అభివృద్దిని సాదించారని మరింతగా సాదించాడానికి మీరు ఆదర్శంగా నిలవాలని విద్యార్ధినీలను కోరారు. అనంతరం వివిద క్రిడలను సాగించారు. ఇంకా మూడు రోజుల పాటు సాగే క్రిడల్లో విజేతలను గుర్తించి చివరి రోజు సత్కారాలు మోమోంటోలు అందివ్వనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. ఈ క్రిండలో ఉమ్మడి నల్లగోండ జిల్లా లోని 9 గురుకుల పాఠశాలలకు చేందిన 765 మంది విద్యార్దులు పాల్గోనుచున్నారని ఎలాంటి వసతి సౌకర్యాల లోపం లేకుండా ఎర్పటు చేసినట్లు ప్రిన్సిపాల్ పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్.ఐ . శ్యామ్‌నాయక్, సంస్త వైస్ ప్రిన్సిపాల్ , పి.డిలు, పిఇటిలు సిబ్బంది విద్యార్ధినీలు పాల్గోన్నారు.

# పకడ్భంధీగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకట్రావు



కోదాడ, మేజర్‌న్యూస్ : పకడ్భంధీగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుచేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశంలో నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలన్నారు. జిల్లా ఇన్‌చార్జీ ఎస్పీ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు రమణ నాయక్, డీఎస్పీ ప్రకాష్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, వివిధ మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, సీఐలు, ఎస్సైలు, అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలు



నిడమనూరు, మేజర్‌న్యూస్ ః కుందూరుజానారెడ్డి సమక్షంలో వివిద పార్టీలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కంచుపాపయ్య ముప్పారం మాజీ సర్పంచ్ రాజయ్య, ఎల్లయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మేరెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి, ఎక్కు ఎంపీపీ అంకతి వెంకట రమణ, శాకాపురం మాజీ సర్పంచ్ చేకూరి వంశీ, మేరెడ్డి కృష్ణ వివేక్ పాల్గొన్నారు.

**నకిరేకల్ ః** నకిరేకల్ నియోజక వర్గ పరిధిలోని కేతేపల్లి మండలం బండెపాలెం గ్రామ



ఉపసర్పంచ్ చేపల భిక్షం రెడ్డి శుక్రవారం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ మాజీ శాసన సభ్యుడు వేముల వీరేశం ఆర్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెండ్యం శ్రీనివాస్, జక్కల రవి వర్మ, చెవుగోని శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

**మోదిని గూడెంలో ః** నకిరేకల్ మండలం మోదిని గూడెం గ్రామంలోని గ్రామ ఉప సర్పంచ్ ఆద్వర్యంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని శుక్రవారం కలిసి రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలిపి కాంగ్రేస్ పార్టీ గెలుపు కృషి చేస్తామన్నారు.

# ఘనంగా బతుకమ్మ




రామన్నపేట, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో మహిళా అద్యాపకురాలు విద్యార్థినులు బతుకమ్మలు ఏర్పాటు చేసి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కాలేజి ప్రిన్సిపల్ రహత్‌ఖానం, కర్నేగి అనిత, సుంకర రమాదేవి, సరిత, ఇందిర, శ్రీదేవి, డా. బెల్లి యాదయ్య, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మీటింగ్‌లు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు

## ఎస్పీ అపూర్వరావు





మర్రిగూడ, మేజర్‌న్యూస్ ః అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో కోడ్ అమలులో ఉన్నందున పోలీసుల అనుమతి తీసుకోకుండా మీటింగ్‌లు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ అపూర్వరావు అన్నారు. శుక్రవారం వారు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. మండల పరిదిలో నరసింహపురం గేటు వద్ద వాహనాలను పకడ్బందీగా తనిఖీలు నిర్వహించి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ సందర్భంగా డబ్బులు, లిక్కర్ పంచే వారిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. ఈ నెల 6 నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు టీం మండలంలో పర్యటిస్తున్నారని రాత్రి 10 తర్వాత పౌండ్ వైలేషన్ పెట్టినట్లయితే ఎంసీసీ టీం వారిపై కేసులు నమోదు చేస్తుందని హెచ్చరించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించినట్లు వారు తెలిపారు. దీనికి కేంద్ర బలగాలు సెంట్రల్ ఆర్మడ్ పోలీస్ ఫోర్సు సీఏపీఎఫ్ వస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతలను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె అన్నారు. సీనియర్ అధికారులతో గతంలో జరిగిన ఎన్నికలకు సంబందించిన వివరాలను ప్రజల దగ్గర నుంచి తెలుసుకుని రాబోయే ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారిస్తామన్నారు. జిల్లాలో బెల్టు షాపులను క్లోజ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో ఈ నెల 6 నుంచి 2.30 కోట్ల నగదు, 16 లక్షలు లిక్కర్, 12 లక్షల గంజాయి, గోల్డు, సిల్వర్ కలిపి 12 లక్షలు పట్టుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. వాహన తనిఖీల్లో నాంపల్లి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నవీన్‌కుమార్, ఎస్ఐ కె. రంగారెడ్డి, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు టీడీపీ సిద్దంగా ఉండాలి : ఐలయ్య యాదవ్





చండూరు, మేజర్‌న్యూస్ః రాబోయే అసెంబ్లి ఎన్నికలకు టీడీపీ పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ అన్నారు. చండూరు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ హయంలోనే బడుగు బలహీన వర్గాల ఆర్థిక రాజకీయ సామాజిక చైతన్యం వచ్చిందన్నారు. బాబు అక్రమ అరెస్టులపై నిరసనలు, ధర్నాలు చేయవద్దన్న మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలకు బీఆర్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎం.డి. షరీఫ్, గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, ఎర్రజెల్ల లింగయ్య, ఏర్పుల సుదర్శన్, దోమల వెంకటయ్య, మొగుదాల పార్వతమ్మ, నెట్టు శ్రీకాంత్, గంట అంజయ్య, మారగోని అశోక్‌గౌడ్, పగడాల లింగయ్య, కొలను వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

**సీఎం జగన్ దిష్టిబొమ్మ దగ్ధం.....**

చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి 35 రోజులు అయిన సందర్భంగా అందుకు నిరసనగా 35 తలకాయల సీఎం జగన్ దిష్టిబొమ్మను టీడీపీ నాయకులు దగ్ధం చేసారు.

# భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగుర వేస్తం

## డిసిసి మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## మాజీ జెడ్పి చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి

## కాంగ్రెస్ కార్యకర్తల భారీ ర్యాలీ





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని డిసిసి మాజీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయనతోపాటు మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక టూరిజం పార్క్ నుండి బాలాజీ ఫంక్షన్ హాల్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు ,ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను గడపగడపకు తీసుకెళ్లాలని ,పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. కాగా వివిధ పార్టీలకు చెందిన పలువురు వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు వారిని గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిసి వైస్ చైర్మన్ సామ మధుసూదన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, పట్టణ శాఖ అధ్యక్షుడు భారత లవ కుమార్, వలిగొండ ఎంపీపీ నూతి రమేష్, తంగడిపల్లి రవి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి ,సింగిల్ విండో వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, రాజీవ్ గాంధీ పంచాయతీ సంఘటన్ జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్, సర్పంచులు బోడిగే శంకరయ్య చిన్నలచ్చి లింగస్వామి, ఎంపీటీసీ చిలుక బుచ్చయ్య, ఉప సర్పంచులు పడాల సతీష్ చారి, సాయిరాం, కౌన్సిలర్లు బోగ భానుమతి విష్ణు, మోటే రజిత రాజు, నాయకులు కాసుల అంజయ్య, టి.వెంకటేశం, బండారు ప్రకాష్ రెడ్డి, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, కీర్తి సంజీవ, జింకల కుమార్, చేరాల సుధీర్, వేముల పాండు, రావుల జంగయ్య, బసవ రెడ్డి, రావుల అనిల్, జింకల సురేష్, గ్యార సందీప్, తోట శ్రీనివాస్, చేరాల మహేందర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.